సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య

ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హనుమకొండ, అక్టోబర్ 6 : ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఎంపీ కడియం కావ్య తెలిపారు. ఆదివారం బాలసముద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీహరి అధ్యక్షతన జరిగిన వరంగల్ డివిజన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 38వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. డివిజన్ పరిధిలోని 13 బ్రాంచ్ యూనిట్ల నుంచి 180 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ షేర్లను అమ్మడం ఎల్ఐసీని ప్రైవేట్ పరం చేయడంలో భాగమేనన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మోదీ ప్రభుత్వం అంబానీ, అదానీకి కట్టబెట్టాలని చూస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో ఎస్‌సీజెడ్ ఐఈఎఫ్ అధ్యక్షుడు సతీష్, ఏఐఐఈఏ అధ్యక్షుడు శ్రీహరి, రవి, శ్రీనివాసన్, వరంగల్ సీనియర్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణియన్, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఆకాశవాణి వ్యాఖ్యాతల సంఘం నూతన కమిటీ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 6 : ఆకాశవాణి వరంగల్ జిల్లా వ్యాఖ్యాతల నూతన సంఘాన్ని ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా డాక్టర్ పసుల ఎల్లయ్య వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గాదె శ్యామ్, చైతన్య, స్వప్న, సహాయ కార్యదర్శులుగా స్రవంతి, రామకృష్ణచారి, గౌరవాధ్యక్షుడిగా పల్లె నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా ఎల్లయ్య, మగ్దూం, వాణిశ్రీ, కృష్ణ, చంద్రశేఖర్‌రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిశోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా సుమలత, శ్రీనివాస్, సమన్వయకర్తలుగా భాగ్య, వాణి, కార్యవర్గ సభ్యులుగా శ్యామల, స్వాతి, సంధ్యారాణి, సతీశ్ ఎన్నికయ్యారు.

గట్లకానిపర్తి నుంచి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ఇక్కడ జర జాగ్రత్త!

శాయంపేట, అక్టోబర్ 6 : ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డు మలుపు శాయంపేట మండలం గట్లకానిపర్తికి వెళ్లేది. ఇటు సూరంపేట నుంచి గట్లకానిపర్తికి, అక్కడి నుంచి శాయంపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు. అయితే ఇక్కడ రోడ్డు పక్కనే పీతురు వాగు కాల్వ ఉన్నది. ఏడాది క్రితం భారీ వానలకు పెద్దచెరువు వరద ఉధృతితో ఈ రోడ్డు మలుపు కోతకు గురైంది. ఏడాదైనా మలుపు వద్ద సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు ప్రమాద సూచికలు పెట్టలేదు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-AII

HOUSE FOR SALE
★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-000

BUSINESS OFFER
★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, అక్టోబర్ 6 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ ఆపరేషన్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల వల్ల న్యూ శాయంపేట సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ నగర్, దీన్‌దయాళ్ నగర్, పోస్టల్ కాలనీ పరిధిలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

మరో వ్యక్తిని ఢీకొట్టిన వందే భారత్.. పరిస్థితి విషమం

కాజీపేట, అక్టోబర్ 6: కాజీపేట జీఆర్పీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి రైలుకింద పడి ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ వృద్ధుడిని వందేభారత్ రైలు ఢీకొట్టగా, పరిస్థితి విషమంగా ఉన్నది. కాజీపేట జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే అధికారుల నుంచి శనివారం రాత్రి 9గంటలకు పెండ్యాల– కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం వచ్చింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మృతుడి వయసు 30–35 ఏళ్ల మధ్య ఉంటుందనని, చామనఛాయ రంగు, 5.5 ఎత్తు కలిగి ఉన్నాడని తెలిపారు. ఛాతిపై కుడివైపున ఎస్, ఎడమ వైపు బీ అనే పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచామన్నారు. సంబంధీకులు కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 87126 58609, 94400 27342 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. హసన్‌పర్తి రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి నాగపూర్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే అధికారులు, స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, వృద్ధుడిని ఎంజీఎం దవాఖానకు తరలించారన్నారు.

సెక్యూరిటీ గార్డుపై కేసు నమోదు

సుబేదారి, అక్టోబర్ 6 : నక్కలగుట్ట హరిత హోటల్ సెక్యూరిటీ గార్డుపై సుబేదారి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. హోటల్ ఉద్యోగులు రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నప్పుడు సెక్యూరిటీ గార్డు ఫొటోలు తీసి హోటల్ వాట్సాప్ గ్రూప్‌లో పెట్టడం అనేది సెక్యూరిటీ గార్డు విధి. కాగా, ఓ మహిళ ఉద్యోగి మూడు రోజుల క్రితం డ్యూటీకి వచ్చి రిజిస్టర్‌లో సంతకం పెడుతున్న సమయంలో సెక్యూరిటీ గార్డు మనోహర్ ఫొటో తీసి వాట్సాప్ ద్వారా బయటి వ్యక్తి సురేశ్‌కు పంపించి, ఆ మహిళా ఉద్యోగిని కించపరిచేలా చాటింగ్ చేశాడు. విషయం తెలుసుకున్న ఆ మహిళా ఉద్యోగి భర్త సుబేదారి పోలీసు స్టేషన్‌లో మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేయగా, ఐటి యాక్ట్ కింద సెక్యూరిటీ గార్డు మనోహర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

- జిల్లాలో 149 కేంద్రాల ఏర్పాటు
- లక్ష్యం 1.50 లక్షల మెట్రిక్ టన్నులు
- సన్నాలు, దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు
- నెలాఖరు వరకు మార్కెట్‌లోకి ధాన్యం

హనుమకొండ, అక్టోబర్ 6 : జిల్లాలో వానకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. వరిసాగు లెక్క తేలడంతో దిగుబడి అంచనా వేసిన అధికారులు అందుకు అనుగుణంగా గత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ సూచనల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి సన్న, దొడ్డు రకం వడ్లు కొనుగోలు చేయనున్నారు. ఈ నెలాఖరులోగా వడ్లు మార్కెట్‌లోకి రానున్నందున రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తున్నది. వ్యవసాయశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో 51,077 హెక్టార్లలో వరిసాగు కాగా 2,57,917 టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశాలున్నట్లు అంచనా వేశారు. ఇప్పటికే కలెక్టర్ ప్రావీణ్య సివిల్ సప్లయ్, మార్కెటింగ్, డీఆర్‌డీఏ, డీసీవో శాఖల అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించి కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 149 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అవసరం మేరకు గన్నీ సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు సమకూర్చుకోనున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయనున్నట్లు సివిల్ సప్లయ్

అధికారులు తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలన్నారు. కాగా, ఈసారి సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయనున్నారు. సన్నరకాలను సులభంగా గుర్తించేందుకు వై ఆకారంలో ఎరుపు రంగు దారంతో కుట్టనున్నారు. దొడ్డు రకం వడ్లను మాత్రం గ్రీన్ కలర్ దారంతో కుడతారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాను ఐదు సెక్టార్లుగా విభజించారు. కొనుగోళ్లకు సంబంధించి టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తారు. ఈసారి కొత్తగా సెంటర్‌కు ఒక సీరియల్ నంబర్ సైతం కేటాయిస్తున్నారు.

1.50లక్షల టన్నులే లక్ష్యం

ఈ సీజనల్‌లో పంట దిగుబడి 2,57,917 టన్నులు వస్తుందని అధికారులు అంచనా వేశారు. వీటిలో సన్న రకాలు 1,72,577 టన్నులు, 85,340టన్నులు ఉన్నాయి. కాగా సన్నరకం నుంచి 25వేల టన్నులు స్థానిక అవసరాలకు, మరో 35వేల టన్నులు విత్తనాలకు, మిల్లర్లకు 14వేల టన్నులు, 98,577టన్నులు సివిల్ సప్లయ్ శాఖ నుంచి కొనుగోలు చేయనున్నారు. దొడ్డు రకానికి సంబంధించి స్థానిక అవసరాలకు 5వేల టన్నులు, విత్తనాలకు 22,917టన్నులు, మిల్లర్లకు 6వేల టన్నులు, సివిల్ సప్లయ్ శాఖ ద్వారా 51,423 టన్నులే లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రేడ్–ఏ రకానికి క్వింటాల్‌కు రూ. 2,320, కామన్‌కు రూ.2,300 చెల్లించనున్నారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.2,320తోపాటు రూ.500 బోనస్‌గా చెల్లిస్తారని తెలిపారు. ఏఈవో పరిశీలించి సన్న ధాన్యమేనని సర్టిఫై చేసి టోకెన్ ఇస్తారు. ఆ తర్వాతే ధాన్యం కొనుగోలు చేస్తారు.

జిల్లాలో 149 కొనుగోలు కేంద్రాలు

జిల్లాలోని 14 మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలుకు 149సెంటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఐకేపీ 48, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు(పీఏసీఎస్) సంబంధించి 90, డీసీఎంఎస్ ఒకటి చొప్పున కేంద్రాలు ఉన్నాయి. లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు 37.5లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా, 9,68,291 అందుబాటులో ఉన్నాయని, 27,81,709 గన్నీల బ్యాగుల కోసం ఇండెంట్ పెట్టినట్లు అధికారులు తెలిపారు. 3,725 టార్పాలిన్లు అవసరం కాగా, అందుబాటులో 2005 ఉండగా ఇంకా 1,725 కావాల్సి ఉంది. 149 ప్యాడీ క్లీనర్స్ 120 అందుబాటులో ఉండగా 29 కావాల్సి ఉంది. 170 మాయిశ్చర్ మిషన్లకు 162 అందుబాటులో ఉన్నాయి. 209 వేయింగ్ స్కేల్స్ అవసరం కాగా 202 ఉన్నాయి. 149 హస్క్ రిమూవర్స్, 50 గ్రెయిన్ డ్రయర్స్, 149 కాలిపర్స్ అందుబాటులో ఉన్నాయని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు.

ఐదు సెక్టార్ల ద్వారా కొనుగోళ్లు

ధాన్యం కొనుగోళ్లకు జిల్లాలోని మండలాలను ఐదు సెక్టార్లుగా విభజించారు. శాయంపేట సెక్టారులో శాయంపేట, ఆత్మకూరు మండలాలు, హసన్‌పర్తి సెక్టార్‌లో హసన్‌పర్తి, ఐనవోలు, హనుమకొండ, కాజీపేట మండలాలు, ధర్మసాగర్ సెక్టార్‌లో ధర్మసాగర్, వేలేరు మండలాలు, కమలాపూర్ సెక్టార్‌లో కమలాపూర్, నడికూడ, పరకాల మండలాలు, భీమదేవరపల్లి సెక్టార్‌లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు చేర్చారు.

గత ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఇలా..

2022–23 ఖరీఫ్ సీజన్‌లో 133 కేంద్రాల ద్వారా 13,854 మంది రైతుల నుంచి గ్రేడ్ ఏ, కామన్ కలిపి మొత్తం 79,161.920 టన్నులు కొనుగోలు చేసి రూ.174.06కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. యాసంగి సీజన్‌లో 142 కేంద్రాల ద్వారా 22,527 మంది రైతుల నుంచి గ్రేడ్ ఏ, కామన్ కలిపి మొత్తం 92,795.52 టన్నులు కొనుగోలు చేసి రూ.204.23కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు వివరించారు.

ఏర్పాట్లు చేస్తున్నాం

వానకాలం ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది నుంచి సన్నవడ్లకు ప్రభుత్వం రూ.500బోనస్ చెల్లిస్తుంది. రైతులు నిబంధనలను తప్పకుండా పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలి. రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదైన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. నెలాఖరులోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే అవకాశం ఉంది.

– మహేందర్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం, హనుమకొండ జిల్లా

కూష్మాండదుర్గగా భ్రమరాంబికాదేవి

ఐనవోలు/హనుమకొండ, అక్టోబర్ 6 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంబికాదేవి ఆదివారం కూష్మాండ దుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హనుమకొండ హనుమద్గిరి పద్మాక్షి అమ్మవారు భక్తులకు కూష్మాండ (మహాలక్ష్మి) అలంకరణలో దర్శనమిచ్చారు. భూపాల్‌పల్లి ఓఎస్‌డీ సంపత్ రావు దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

మహాలక్ష్మీదేవిగా రుద్రేశ్వరీ..

హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయంలో రుద్రేశ్వరీదేవిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల ఆలయం ఆవరణలో యాగం చేస్తున్న భక్తులు

ఐనవోలు: కూష్మాండదుర్గ అలంకరణలో భ్రమరాంబికాదేవి

హనుమకొండ : పద్మాక్షి అమ్మవారు

విలువలతో కూడిన జీవితం కోసం కష్టపడాలి

కాజీపేట, అక్టోబర్ 6 : యువత విలువలతో కూడిన జీవితం కోసం కష్టపడాలని బాల వికాస వ్యవస్థాపకురాలు బాలథెరిస్సా జింగ్రాస్ అన్నారు. ఫాతిమానగర్‌లోని బాల వికాస కేంద్రంలో సంస్థ వార్షిక సదస్సులో భాగంగా ఆదివారం సాలిడారిటీ క్లబ్, సోఫార్ సంస్థలు సంయుక్తంగా 102 మంది పేద అనాథలకు రూ.17లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం జన వికాస ఆధ్వర్యంలో విద్యార్థులకు సరుకులు, బ్యాగులను పంపిణీ చేశారు. సంస్థ కోశాధికారి రవి గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి, మేనేజర్ లత, దాతలు రఘురామ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సురేశ్‌కుమార్, మహేశ్వర్‌రెడ్డి, అప్పరావు, శోభా శౌరిరెడ్డి, సురేశ్‌రెడ్డి, హరీశ్, లూర్దురెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బాల వికాసలో చెక్కులను అందజేస్తున్న దాతలు

ఇష్టారాజ్యంగా హైవే మరమ్మతులు

శాయంపేట, అక్టోబర్ 6 : 356సీ జాతీయ రహదారి మరమ్మతు పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సింగారం శివారులో ఎత్తువంపులున్న చోట సగమే రోడ్డేశారు. మిగిలిన ఎత్తువంపులను జేసీబీతో పక్కకు నెట్టేసి వదిలేశారు. ఇది ఇంకా ప్రమాదకరంగా మారిందని, మోపెడ్‌లు తరచూ అదుపుతప్పి కింద పడుతున్నట్లు చెప్పారు. మాందారిపేట సమీపంలో ఎత్తువంపులను ఏమాత్రం తొలగించకుండా, కొత్తరోడ్డు వేయకుండా వదిలేశారు. పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మాందారిపేట వద్ద హైవేపై జేసీబీతో నెట్టి వదిలేసిన దృశ్యం

'ఓరుగల్లు వాకర్స్' తృతీయ వార్షికోత్సవం

హనుమకొండ, అక్టోబర్ 6 : ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం హనుమకొండ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కార్యాలయంలో నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ.. మంచి ఆరోగ్యానికి నడక, వ్యాయామం ముఖ్యమన్నారు. అనంతం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాధవపెద్ది రమేశ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కనుకుంట్ల రవికుమార్, కోశాధికారి చిందం రవీందర్, ప్రవీణ్ కుమార్, వేణుగోపాలరావు, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్‌పాల్గొన్నారు.

సన్మానించిన ఉపాధ్యాయులతో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

హైడ్రా బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గుండె విజయరామారావు

వేలేరు, అక్టోబర్ 6 : హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి గుండె విజయరామారావు డిమాండ్ చేశారు. ఆదివారం వేలేరులో ఆయన మాట్లాడుతూ.. సుందరీకరణ పేరుతో ప్రభుత్వం నిరుపేదల ఇండ్లు కూల్చివేస్తున్నదని, హైదరాబాద్‌ను కొత్తగా సుందరీకరణ చేయాల్సిన అవసరం లేదని, గతంలోనే ఈ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని, ఎలా రిజిస్ట్రేషన్ చేశారని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాట్రేవుల రాజు యాదవ్, కిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు

ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా సునంద

ఆత్మకూరు, అక్టోబర్ 6 : ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బీరం సునంద, వైస్ చైర్మన్‌గా తంగెళ్లపల్లి తిరుపతితో పాటు 12మంది డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సునంద గూడెప్పాడ్ సర్పంచ్, ఆత్మకూరు ఎంపీపీగా పనిచేశారు. కాడబోయిన రమేశ్, పిట్టల రాజేందర్, షేక్‌నవీర్, శానబోయిన రవి, దామెర చక్రియ, లక్కి డి సుజాత, మొండ్రాతి భిక్షపతి, పల్లె దయాకర్, గౌరు రాజిరెడ్డి, జాడి రాజీవ్ గాంధీ, పాడి గణపతిరెడ్డి, సీహెచ్ భానుప్రకాశ్‌ను డైరెక్టర్లుగా నియమించారు. సహకరించిన ఎమ్మెల్యేలు ప్రకాశ్‌రెడ్డి, నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.


బీరం సునంద

దామెర శాలివాహన కమిటీ ఎన్నిక

దామెర, అక్టోబర్ 6 : వీరభద్రస్వామి శాలివాహన(కుమ్మర) దామెర గ్రామ నూతన కమిటీ ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా దామెరుప్పుల భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా దామెరుప్పుల అశోక్, గౌరవాధ్యక్షుడిగా దామెరుప్పుల శంకర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

భూమి బలం తెలిస్తేనే మంచి పంటలు

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 6 : రైతులకు తమ వ్యవసాయ భూమి బలం తెలిస్తేనే మంచి పంటలు పండించడానికి వీలవుతుందని ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ దక్షిణ భారత డైరెక్టర్ జనరల్ జయదీప్ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆదివారం హనుమకొండలో ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జయదీప్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను అందించడంలో డీలర్లది కీలక పాత్ర అన్నారు. 14 సంవత్సరాల నుంచి తమ కంపెనీ భూసార పరీక్షలు నిర్వహిస్తున్నదని తెలిపారు. జోనల్ మేనేజర్ రాజిరెడ్డి, బాబూ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పున్నం చందర్, మునీందర్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయ ప్రదీప్


తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంఘం బాధ్యులు

పేద రెడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

న్యూ శాయంపేట, అక్టోబర్ 6 : రాష్ట్రంలోని నిరుపేద రెడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. హంటర్ రోడ్డులోని అభిరామ్ గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జిల్లా స్థాయి రెడ్డి సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అర్జుల కిషన్‌రెడ్డిని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. జిల్లా నాయకులు నల్ల సంజీవరెడ్డి, చందుపట్ల నర్సింహారెడ్డి, రావుల నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వీరారెడ్డి, విజయ ప్రకాశ్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రఘుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

శాయంపేట, అక్టోబర్ 6 : మండలంలోని సాధన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగా సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి శనివారం మృతి చెందారు. మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సమ్మయ్యను పరామర్శించారు. సాంబలక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతాలక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పోడమేకల మమత–సంపత్, అరికిల్ల ప్రసాద్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మారెపల్లి మోహన్, గ్రామ అధ్యక్షులు పాపయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్

మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్‌పై పోరాటం

కమలాపూర్, అక్టోబర్ 6 : ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కమలాపూర్ అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 9న కలెక్టరేట్ ముట్టడి చేపడుతామని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అంకిల్ల రాజు, పోడేటి రాజు, చిలువేరు సంపత్, శనిగరపు రవీందర్, ప్రసాద్, చంద్రమౌళి, రమేశ్, రాజమల్లు, గణేశ్ పాల్గొన్నారు.

ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 6 : ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమానికి వినయ్ భాస్కర్–రేవతి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ మన బతుకు చిత్రాన్ని ఆవిష్కరిస్తుందని తెలిపారు.

మహిళలతో దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబ సభ్యులు

బతుకమ్మ ఆడుతున్న మహిళలు